# ఊరు కొత్తబడింది



డా॥ తుమ్మలపల్లి వాణీకుమారి

# ఊరు కొత్తబడింది

డా॥ తుమ్మలపల్లి వాణీకుమారి

# ఊరు కొత్తబడింది

అన్ని హక్కులు రచయిత్రివి

ప్రతులు : 500

ముద్రణ : మార్చి, 2010

**డి.టి.పి.**

రాజనాల సాయిశంకర శాస్త్రి, విద్యానగర్, హైదరాబాద్

**కూర్పు**

చెరుకుపల్లి నాగలక్ష్మి,

మైత్రేయ ఆర్ట్స్ అండ్ ప్రింటర్స్, హైదరాబాద్.

సెల్ : 9908084797

**ముద్రణ**

కర్షక్ ఆర్ట్స్ అండ్ ప్రింటర్స్,

40, ఎ.పి.హెచ్.బి., విద్యానగర్, హైదరాబాద్.

ఫోన్ : 27618261

ప్రతులకు

**డా|| తుమ్మలపల్లి వాణీకుమారి**

003, సొనాటా అపార్ట్‌మెంట్స్,

విద్యానగర్, హైదరాబాద్ - 500 044.

సెల్ : 9849362876.

# అంకితం



నానమ్మ – తుమ్మలపల్లి సీతారామమ్మ



అమ్మమ్మ
అయ్యంకి సత్యవతమ్మ



అమ్మమ్మ
వల్లూరి వైదేహమ్మ

ఈ మాతృమూర్తుల
అవ్యాజమైన ప్రేమామృత వృష్టిలో
తడిసి, తనిసి
అశ్రునివాళితో ...

– రచయిత్రి

# నా మాట

బాల్యం ఎవరికయినా ఆనందాన్ని కలిగించేదే ! కాని నా స్మృతులు నన్ను నిరంతరం వెంటాడి వాటికో అక్షరరూపాన్ని కల్పించేవరకు ఊరుకోలేదు. ఒకసారి నేను చిన్నతనంలో గడిపిన ఊరికి వెళ్ళి వచ్చి మాటల సందర్భంలో శ్రీ రాళ్ళబండి కవితాప్రసాద్ గారితో చెప్పాను. ఆ జ్ఞాపకాలతో నేను వ్రాసిన కవిత నొకదానిని వినిపించాను. ఆ స్మృతులను కవితలుగా కాక వచనంలో వ్రాస్తే ప్రతి సంఘటన, ప్రతి అనుభూతి జారిపోకుండా పదిలంగా ఉంటుందని సూచించారు. నిజమేననిపించింది. ఆ ఆలోచనే ఈ పుస్తకంగా అవతరించింది. నా ఈ చిట్టి పాపకి పేరు పెట్టిన మేనమామ కూడా ఆయనే ! ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

బాల్యంలో వేసిన అడుగులన్నిటికీ చేయూతనిచ్చి నన్నింతదాన్ని చేసిన మా అమ్మమ్మకు, నానమ్మకు పుస్తకాన్ని అంకితమివ్వటం నా కనీస ధర్మమని భావిస్తున్నాను. అడగగానే ఎన్నో పనులమధ్య తీరిక చేసుకొని ***'స్మృతిరేఖల్లో చిద్విలాసాన్ని'*** అందించిన గురుతుల్యులు, మాన్యులు శ్రీ కసిరెడ్డిగారికి ధన్యవాదాలు. ఇంకేముంది చెప్పటానికి ? పుస్తకం మీ ముందుంది. ప్రోత్సహించి ఆశీర్వదిస్తారని ఆశిస్తూ ....

***రచయిత్రి***

**ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**
అధ్యక్షులు,
జాతీయ సాహిత్య పరిషత్,
ఆంధ్రప్రదేశ్.

# స్మృతిరేఖల్లో చిద్విలాసం

జగత్తులో కొత్తగా కనిపించేదేదైనా పాతబడుతుంది. సనాతనమైన వెలుగు, చీకటి, గాలి, నీరు మట్టి, ఆకాశం, ప్రాణం మాత్రం నిత్యనూతనమైనవి. అందుకే వీటిని సత్య సనాతనం, నిత్యనూతనం అంటూంటాం.

మరి మన ఊరు, ఆ ఊరి సౌరు; మనం ఉన్నప్పుడు, మనం లేనప్పుడు ఒకేవిధంగా ఉంటుందా ? సత్య సనాతనం, నిత్య నూతనం అనుకోవడానికి వీలవుతుందా ! అంటే కాదు.

మానవుడు నిర్మించినదేదైనా శిథిలమవుతుంది. అయితే అవి శిథిలమైనా వాటి తీపి గుర్తులు మాత్రం మనసులో అలాగే వుంటాయి.

మనిషి లేడు; మనిషి పాదముద్రలున్నాయి. ఆ ముద్రలు మనిషి రూపు బొమ్మ గట్టిస్తాయి.

ఊరు సౌరూ అంతే. ఆ ఊరిని అంటిపెట్టుకొన్న గాలి, ఎండ, నీరు, ఆకాశం, భూమి మాత్రం అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ ఒకేవిధంగా ఉంటాయి. అయితే మనం చూచిన భూమి మీద మార్పులు వస్తాయి; దారులు విస్తరిస్తాయి. కాంక్రీటును పులుముకొంటాయి, తారును హత్తుకుంటాయి. పూరి గుడిసెలు మేడలవుతాయి. కాల్వల నీళ్ళు చెరువుల్లో కుదురుకొంటాయి. శుద్ధిచేసిన నీళ్ళు నల్లాల్లో (కుళాయిల్లో) కూతవేస్తాయి. మనుషుల మనస్సులనుబట్టి అన్నీ రంగులద్దుకొంటాయి. మెరిసి పోతుంటాయి.

పరమాత్ముని సృష్టిలోని పాతవాటిలో మార్పులేకున్నా మానవసృష్టిలోని వాటిల్లో ఎటుచూచినా మార్పులే. దేశకాల పరిస్థితులు, అభిరుచులు ఆధిపత్యం వహిస్తాయి. ఇటువంటి మార్పులకు కారణమవుతాయి.

అయితే పాతవాటితో మనస్సు పెనవేసికొన్న ఓ రచయిత్రి ఓ ఇరవైముప్పయ్యేళ్ళ క్రింది తమ ఊరిని, తాను పెరిగిన ఊరును గురించి ఆలోచించిందనుకోండి ! ప్రేమ, ఆర్ద్రత, సాన్నిహిత్య స్పర్శ, నాటి చెట్టూ చేమ పలకరింపులు, తోటి స్నేహితుల

ఆటల్లో పులకరింతలు ఒక్కొక్కటిగా గుర్తుకు తెచ్చుకుంటుంటే అవి రసరేఖలుగా, దీపశిఖలుగా కళ్ళముందు నిలుస్తాయి. అలా నిలిచిన కారణంగానే డా॥ తుమ్మలపల్లి వాణీకుమారి గారి 'ఊరు కొత్తబడి' ఆవిర్భవించింది.

ఓ నలభైయేళ్ళు వెనక్కు వెళ్ళారు. పచ్చిగా ఉన్న బాల్యంలో అడుగులు వేశారు. అప్పటి తప్పటడుగులు గుర్తున్నాయి; అదీ సంతోషం. ఎక్కడో మనసు లోపటి పొరల్లో దాగినవి, హృదయం లోతుల్లో తాకీ తాకనట్లు ఉన్నవి బయటికి లాగడం మామూలు మాట కాదు.

అలా కూర్చొని, ఆ ఊహాలోకంలో విహరిస్తుంటే వారెన్నో పర్యాయాలు తమను తాము మరిచిపోయి ఉంటారు. అప్పుడు ఆ పక్కన ఎవ్వరు సవ్వడి చేసినా వారికి వినిపించదు. లోకాన్ని వదలి లోపలికి చూచుకొనప్పుడు కనిపించే మధుర సన్నివేశాలెన్నెన్నో !!

అయితే ఆ భావుకతలో లీనం కాకుండా తమనుతాము గిల్లుకొని వాస్తవిక ప్రపంచంలోకి వచ్చి అప్పటివరకు మనోముకురంలో కనిపించిన దృశ్యాలకు అక్షరాకృతినిచ్చారు; ఆ ఆకృతే ఊరు కొత్తబడింది.

అయినంపూడి, వేల్పూరు, తిరుపతి, గుడివాడల్లో ఓ పన్నెండేళ్ళలోపు బాల్యంలోనే వారు గడిపారు. తరువాతవన్నీ పెద్ద చదువులు; మరీ పెద్ద ఊళ్ళల్లో.

అమ్మమ్మ కేకలు, బుల్లమ్మమ్మ నడకలు, తాతయ్యల పనులు, స్కూలు మాస్టారులు, దేవాలయం పూజారులు, మల్లెపూల అరుగులు, మట్టిచెట్టు నీడలు, హరికథా శ్రవణాలు..... ఇలా ఎన్నో ఆనాటి చిన్నారిలోకంలోకి వెళ్ళి రసరమ్యంగా, భావగర్భితంగా, అనుభూతి సుందరంగా అందించారు డా॥ తుమ్మలపల్లి వాణీకుమారిగారు.

ఈ కథనాన్ని గూర్చి చెప్పడం నాకిష్టంలేదు. ఎందుకంటే మీరూ చదువుతారు; చదివి మీరూ మీ చిన్నతనంలోకి వెళ్ళిపోతారు. నేను కూడా అలాగే వెళ్ళిపోయాను. కొంతకాలం అక్కడే కూచుండిపోయాను. కదలలేదు. మీరూ కదలరు. మీ పాత ఊరు గుర్తు చేసుకోండి ! మీ ఊరూ కొత్తబడిందా ? అయితే వాణీగారితో పోల్చుకోండి !

అప్పుడు మన ఊళ్ళకు అద్వైతం సిద్ధిస్తుంది. భావాల్లో మమేకం అవుతాం !

భాగ్యనగర్, **కసిరెడ్డి వెంకటరెడ్డి**

తేది 06.02.2010.

# ఇందులో ...


| | | |
|---|---|---|
| 1. | ఊరు కొత్తబడింది ! | 1 |
| 2. | కళ్ళ కెమేరాలు | 3 |
| 3. | కన్నీళ్ళకో చోటు | 6 |
| 4. | చిన్ననాటి చింతనం | 9 |
| 5. | జాతీయాల జోరు | 13 |
| 6. | తీయని తెలుగు | 17 |
| 7. | మా రాములోరి గుడి | 20 |
| 8. | సంజీవదేవ్ చెలిమి | 23 |
| 9. | మా ఊరి కల్పవృక్షం | 25 |
| 10. | మల్లెలు – కొంగలు | 28 |
| 11. | నిత్యాగ్నిహోత్రం | 31 |
| 12. | పోలిమెట్లలో | 35 |
| 13. | మొండిప్రాణం | 37 |
| 14. | వేల్పుల ఊరు | 40 |
| 15. | కర్మయోగి | 44 |
| 16. | మట్టి పరిమళం | 46 |
| 17. | మార్పులు – చేర్పులు | 49 |
| 18. | అక్షయంబుగ కాశి లోపల | 53 |
| 19. | తిండీ – తిప్పలు | 55 |
| 20. | చరిత్రలో గుడివాడ | 58 |
| 21. | తిరుపతిలో | 61 |

# ఊరు కొత్తబడింది !

**ఊరి** మొదట్లో వంతెన దగ్గర ఆటో దిగాను. నేను వెళ్ళవలసిన ఊరు మరో మైలు దూరముంటుంది. నడిచివెళ్దామని అనుకొన్నాను. చిన్నతనంలో ... పట్టుమని పదేళ్ళుకూడా లేని వయసులో ఎన్నోసార్లు నడచినదాన్నే అప్పట్లో ఆ ఊరికి బస్సుండేదికాదు మరి! ఈ వంతెన వరకు వచ్చి పామర్రు, గుడివాడ రహదారి మీదుగా వెళ్ళేబస్సు ఎక్కవలసిందే ఎటువైపు వెళ్ళాలన్నా. ఎటువైపు అంటే నిజానికి అన్ని మార్గాలేమీ లేవు. పామఱ్ఱునుండి గుడివాడ వైపు వెళ్ళే దొకటి, గుడివాడ నుండి పామఱ్ఱు వెళ్ళే దొకటి. రెండింటికి ఒకటే రోడ్డు. ఎదురు బొదురుగా (ఎదురెదురుగా) ప్రయాణిస్తాయన్నమాట వాహనాలు. అమ్మమ్మగారి ఊరినుండి ఈ రోడ్డు దగ్గరకు రావడానికి నడకే గతి మరి! అదృష్టం బాగుంటే ఎప్పుడైనా వెళ్ళేటప్పుడో, వచ్చేటప్పుడో ఒక గూడు రిక్షా దొరికేది. లేకపోతే లేదు. అప్పటికే 50 ఏళ్ళు పైబడిన అమ్మమ్మలు ఆ రిక్షాకోసం కొంచెం ఆశపడేవారుకానీ నా మటుకు నాకు నిజంగా నడకే హాయిగా ఉండేది. చిన్నప్పటినుండి ఇప్పటివరకూ కూడా నాకు బస్సు, కారు, గూడురిక్షా – ఇలాంటివేమీ పడవు. వాంతులవుతాయి. అదొకబాధ. కారణం అదొక్కటేకాదు నడుస్తూపోతే ఎంచక్కా రోడ్డుకిరుప్రక్కలా ఉన్న పంట పొలాల్ని, అక్కడక్కడా సైనికుల్లా నిటారుగా నిలబడి ఉన్న కరెంటుస్తంభాలనీ, ఆ తీగలమీద వాలే పాలపిట్టల్ని, కాటుకపిట్టల్ని, పిచ్చుకల్ని చూస్తూ

నడవచ్చు. అంతేకాదు మాలపల్లి దగ్గర మలుపు తిరిగి ఉన్న చెఱువుని, అందులోని తామరలని, నీటిలో ప్రతిబింబం చూసుకొంటున్న తాడిచెట్లని, ప్రక్కనే ఉన్న నూతిలోని నీళ్ళు తోడుకుంటున్న పల్లెపడుచుల్ని, వాళ్ళ తలల్లోని ఒంటిరెక్క ఎఱ్ఱమందారాల్ని-అన్నింటినీ కళ్ళు పెద్దవిచేసి మరీ చూసుకుంటూ నడిచేదాన్ని. ఏమిటో అప్పటికీ ఇప్పటికీ ప్రకృతిలోని ప్రతి చిన్న వస్తువూ ఆనందాన్నే కలిగిస్తుంది నాకు. అందుకే నడవడానికే ఇష్టపడేదాన్ని, మధ్యమధ్యలో అమ్మమ్మ కేకలేస్తుండేదనుకోండి. “ఏమిటా పెళ్ళి నడక త్వరగా నడువు” అని. అవన్నీ మళ్ళీ అనుభూతి చెందాలని, ఆజ్ఞాపకాలన్నింటినీ నెమరువేసుకోవాలనీ ఆశపడ్డాను. కానీ ఉదయం ఎనిమిదే అయినా అమ్మ అన్నట్లు ‘ఎండ కొఱివుచ్చు కొచ్చేసింది’. ఏభై ఏళ్ళ వయస్సులో ఉన్న శరీరం పదేళ్ళ వయసున్న మనసుతో సహకరించేటట్లులేదు.

నేనింకా ఆలోచనల్లోంచి తేరుకోకముందే ఆటో ఒకటి వచ్చి ఆగింది. “ఎక్కండి, ఐదురూపాయలు” అన్నాడతను. కొంత బాధ, మరికొంత సంతోషం, ఒకింత ఆశ్చర్యం – ఈ భావాలన్నింటితో శరీరం మరింత బరువెక్కినట్లనిపించింది. ఇక లాభంలేదనుకొని ఆటోలో కూర్చున్నాను. పైగా అప్పుడున్నంత తీరికేది? సమయమేది? వెనక్కివెళ్ళి ఇంట్లో జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొనాలి.

✦ ✦ ✦

# కళ్ళ కెమేరాలు

**ఆ**టో బయలుదేరింది. ఇటుకబట్టీల్లోంచి వచ్చే కాలుతున్న ఇటుకల, ఊక వాసనని చూసి గుండెనిండాగాలి పీల్చుకొన్నాను. 'కాలం మారింది, వేగం పెరిగింది', అని రోజూ అనే, వినేమాటలు నిజంగా అనుభవంలోకి వచ్చినట్లనిపించింది. నిజమే! చిన్న తనంలో దారివెంట నడుస్తూ కనిపించిన దృశ్యాలన్నింటినీ కళ్ళకెమేరాతో ఫొటోలుతీసి వాటిని గుండెలోపలి అరల్లో భద్రపరుచుకున్నాను. కాబట్టే ఈనాటికీ అవన్నీ సజీవంగానే ఉన్నాయి. కానీ ఇప్పుడు – మెల్లగా నడుస్తూ, చూస్తూ, అనుభవిస్తూ, అనుభూతి చెందుతూఉండే ఆ దృశ్యాలన్నీ క్షణాల్లో కనుమరుగయి పోతున్నాయి ఈ యాంత్రికయుగంలో. కన్నుమూసి తెరిచేలోగా ఇటుకబట్టీలు, పసుపుతోటలు, జొన్నచేలు, చెఱువు, నుయ్యి, పాలపిట్టలు అన్నీ మాయమయ్యాయి. మాలపల్లె వస్తోంది. తలతిప్పి చూశాను. గుడిసెల్లో చాలాభాగం మిద్దెలయ్యాయి. (డాబా ఇళ్ళయ్యాయి). మట్టిరోడ్లు పోయి సిమెంటు రోడ్లొచ్చాయి. ఊరు సమీపించింది. మాలపల్లెలోని నుయ్యి తరువాత మళ్ళీ ఊరి మొదట్లో మరొక నుయ్యి ఉంది. ఆ రోజుల్లో ఊరి మొదట ఉన్న వాళ్ళంతా ఆ నూతినీళ్ళనే వాడుకునే వారు. అక్కడా ఒక చెఱువుంది. మరి ఇప్పుడేంచేస్తున్నారో!.

అయితే 15 ఏళ్ళ క్రిందట కూడా వచ్చాను కాబట్టి ఊళ్ళో వచ్చిన కొన్ని మార్పులు తెలుసు. చిన్న చిన్న సందులు సిమెంట్ రోడ్లయ్యాయి. ఇళ్ళు కొన్ని మారాయి. మరికొన్ని అలానే ఉన్నాయి. ఊరి మొదట్లో కోమటి కొట్టుండేది. మధ్యాహ్నంపూట అమ్మమ్మకేమీ తోచకపోతే అక్కడికి తీసుకువెళుతుండేది. నిమ్మతొనలో, ప్యారీచాక్లెట్లో, బటాణీలో ఏదో ఒకటి కొనిచ్చేది. ఆవిడ కబుర్లయ్యేసరికి అవి కాస్తా అయిపోయేవి. అణా, బేడా

ఖర్చవుతుండేవి. ఐదు పైసల బిళ్ళొకటి, పైస బిళ్ళొకటి ఇస్తే కోమటి కూడా ఉదారంగానే చూసేవాడు. బేడ అయితే సరేసరి. ఈలోపు నేను బటాణీలు తింటూ వాళ్ళింటి వెనకే ఉన్న చిన్న కాలువని, ముద్దమందార చెట్టుని చూస్తూ నిలబడేదాన్ని. ఊరి మొదట్లో ఉన్న నుయ్యిలో నీళ్ళు తోడుకుంటున్న ఆడవాళ్ళు పెద్ద గొంతులతో మాట్లాడుకుంటూ, ఒక్కొక్కప్పుడు పోట్లాడుకుంటూ ఉండేవాళ్ళు. అన్నీ వింటూ, చూస్తూ ఉండేదాన్ని. మా తరువాతి మజిలీ మిషన్ మల్లికార్జునుడి ఇల్లు. ఎప్పుడో ఇచ్చిన రవికలకు మమ్మల్ని కూర్చోబెట్టి గుండీలు కుట్టి ఇచ్చేవాడు మల్లికార్జునుడు. ఇక దారిలో పలకరించిన వాళ్ళతో మాట్లాడుతూ ఇల్లు చేరేవాళ్ళం. ఎంత తీరిక! తలచుకుంటే ఆశ్చర్యంగా ఉంటుంది.

హెల్పర్ అద్దెకుండే పాత పెంకుటిల్లు అలానే ఉంది. అందులోనే పంచాయితీ ఆఫీసు ఉండేది. హెల్పర్ అంటే ఎవరికోమరి? కానీ వీధి దీపాలు వెలగక పోతే మాత్రం అతనితోనే చెప్పేవాళ్ళు. ఇవన్నీ క్షణాలమీద దాటి వెళ్ళిపోయాయి. ఆటో దిగి ఊళ్ళోకి అడుగు పెట్టాను. చెఱువునిండా తామరలుంటాయని, వీలయితే ఒకటి రెండయినా కోసుకోవచ్చని ఆశపడుతూ చూస్తే .. ఎంతో నిరాశ – చెఱువయితే ఉందికానీ అందులో తామర పూలు లేవు. తామరల చెఱువు కాస్తా చేపల చెఱువుగా మారిపోయింది. అవును మరి – తామరలతో నిండిన చెఱువు నావంటివారికి మాత్రమే ఆనందాన్నిస్తుంది, కానీ చేపల చెఱువుతో డబ్బులొస్తాయి. ఆరోజుల్లో, ఈరోజుల్లో కూడా మనిషి ప్రకృతిమీదే ఆధారపడుతున్నాడు. కానీ అప్పుడు ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన వస్తువులతో తృప్తిపడి జీవితాన్ని గడిపేవాడు. క్రమంగా ప్రకృతిని తనతో పాటు ఆధునీకరించడానికి ప్రయత్నిస్తున్నాడు. ధనాన్ని సంపాదిస్తున్నాడు. అవసరమా? దీనికి కారణం ఏమిటి? తృప్తి లేకపోవడమా? జీవన విధానం

మారటమా? పెరుగుతున్న ధరలను తట్టుకోవడానికి మార్గాన్వేషణా? ఏమో! నాకయితే నిరాశగానే ఉంది. చెఱువుకి ఎదురుగానే ఇల్లు. కానీ ఏదీ? లేదు. అదే మా ఇల్లు అనటానికి గుర్తుగా మాత్రం ఒకవైపు మిగిలిన గోడ, వెనుకనున్న తాటిచెట్టు మాత్రం ఉన్నాయి. కన్నీళ్ళొచ్చాయి. ఈ కన్నీళ్ళతో పెద్ద గొడవ. నాగరక ప్రపంచంలో మరీను. స్వేచ్ఛగా ఏడవడానికి లేదు. ఏకాంత స్థలాన్ని వెతుక్కోవాలి. అదెక్కడ? అనేది మళ్ళీ ప్రశ్న! రాముడికి పాపం అయోధ్యలో ఏడవడానికి కూడా అవకాశం లేకపోయిందట. అందుకే శంబూకవధ కోసం దండకారణ్యానికి వెళ్ళినప్పుడు గోదావరిని, ప్రస్రవణగిరిని చూసి భోరుమని ఏడ్చాడట. ఎంత అందంగా చెప్పాడు భవభూతి రాముని దుఃఖాన్ని గూర్చి.

**"అనిర్భిన్న గభీరత్వాదంతర్గూఢ ఘనవ్యథః ।**

**పుటపాక ప్రతీకాశో రామస్యకరుణోరసః"॥** అని.

సహజ గంభీరుడు కాబట్టి సీతావియోగం చేత కలిగినదుఃఖాన్ని రాముడు గుండెలోనే దాచుకున్నా అది అతని హృదయాన్ని దహించలేదా? చిరపరిచితాలైన ప్రదేశాల్ని చూసినప్పుడు హృదయకవాటాన్ని చీల్చుకొని పెల్లుబకలేదా?



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1668**

* * *